
www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 27 జూన్ 2023



ఇంటి వద్దకే సంపూర్ణ పోషణ సరుకులు


ప్రజాశక్తి - కాజులూరు

ఇంటి వద్దకే సంపూర్ణ పోషణ సరుకులు పంపిణీ చేస్తారని పల్లిపాలెం సర్పంచ్ ఎం.భాస్కరరావు అన్నారు. కోలంక సెక్టార్‌లోని పల్లిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో సర్పంచ్ భాస్కరరావు అధ్యక్షతన సోమవరం గర్భిణులకు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కళ్యాణి మాట్లాడారు. జూలై 1 నుంచి బాలింతలకు గర్భిణులకు సంపూర్ణ పోషణకు సంబంధించి ప్రభుత్వం అందించే సరుకులను ఇంటింటికీ వెళ్లి ఇస్తారన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్, జిఎం ఎస్‌కె.రామలక్ష్మి, భవాని, అంగన్‌వాడీ వర్కర్లు వై.వరలక్ష్మి, కె.లక్ష్మి, బి.చంద్రకళావతి, పి.సుజాత పాల్గొన్నారు.

అమ్మఒడికి నిబంధనల ముడి

విద్యుత్ వాడకం 300 యూనిట్లు దాటితే పథకం కట్

ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

'మా అబ్బాయి రెడ్డి శివరామకృష్ణ సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. మాకు 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ స్థలంలో ఇల్లు ఉందని, ఈ ఏడాది అమ్మఒడి రాదు అని చెబుతున్నారు. 350 గజాలు స్థలంలోనే ఇల్లు ఉంది. మూడేళ్లుగా ఇచ్చి ఇప్పుడు నిలిపివేయడం సరికాదు' అని తల్లి నాగలక్ష్మి ఆవేదన వ్యక్తం చేస్తోంది. గతేడాది అందిన వారందరికీ ఈ ఏడాది వివిధ కారణాలతో అమ్మఒడిని నిలిపివేశారు. యు.కొత్తపల్లి మండల కేంద్రం ఒక సచివాలయం పరిధిలో 16 మందిని అనర్హత జాబితాలోకి చేర్చారు. 300 యూనిట్ల కంటే అధికంగా విద్యుత్ వినియోగిస్తున్నారని బత్తుల అపర్ణకు, మద్దాల అబ్బాయ్, బత్తుల వీర సత్య వేణికి, నాలుగు చక్రాల వాహనం ఉందని గవర జయలక్ష్మి భవాని, జట్ల శ్రీనివాస్‌కు, సాగుభూమి 3ఎకరాలు అంతకంటే ఎక్కువగా వుందని చోడిశెట్టి మునింద్ర, చోడిశెట్టి హిమశ్రీ తదితరులకు అమ్మ ఒడి నిలిచిపోయింది. ఇలా ఒక్కో సచివాలయం పరిధిలో పదుల సంఖ్యలో అమ్మఒడి అర్హులపై అనర్హత వేటు వేశారు.

'అమ్మఒడి' అమలుకు ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేయడంతో పలువురు లబ్ధిదారులు పథకానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఈనెల 28న ప్రభుత్వం సొమ్ములు జమ చేయనున్న నేపథ్యంలో తమకు అమ్మఒడి అందుతుందో లేదో అని పలువురు తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. 2019-20లో ఉమ్మడి జిల్లాలో ఒకటి నుంచి ఇంటర్ వరకు 8,34,673 మంది విద్యార్థులకు 6,85,748 మందిని అర్హులుగా గుర్తించారు. వీరిలో 4,57,222 మందికి రూ.685.83 కోట్లు సొమ్ము జమ చేశారు. ఇంకా 2,28,526 మందికి వివిధ కారణాలతో అందలేదు. 2020-21లో 8,62,822 మందికి 7,47,596 మందిని అర్హులుగా గుర్తించగా వీరిలో 4,83,622 మందికి రూ.725.43 కోట్లు సొమ్ము అందింది. ఇంకా 2,63,974 మందికి వివిధ కారణాలతో అందలేదు. 2021-22 లో జిల్లాల విభజన తర్వాత కాకినాడ జిల్లాలో 3,10,013 మంది విద్యార్థులను తొలుత అర్హులుగా గుర్తించి వీరిలో 1,87,671 మందికి మాత్రమే రూ.281.51 కోట్లు జమ చేశారు. 1,22,342 మందిని పక్కన పెట్టారు. ఈ ఏడాది ఈకేవైసీ ప్రక్రియ ఇంకా కొనసాగుతుండడంతో అర్హుల జాబితా ఇంకా సిద్ధం కాలేదని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

నిబంధనలు అడ్డంకి

కరెంట్ బిల్లు 300 యూనిట్లు కన్నా తక్కువగా ఉండాలని ప్రభుత్వం ప్రధానంగా నిబంధన విధించింది. ఈ ఏడాది మార్చి నుంచి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి ప్రతి రోజూ 18 గంటల పైనే ఇళ్లల్లో ఫ్యాన్లు,కూలర్లు తిరుగుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్నచిన్న గృహాలకు సైతం 300 పైనే యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగింది. ఇప్పుడు వీరందరికీ అమ్మఒడి అందే పరిస్థితి లేదు. గత ఏడాది వరకు సొమ్ములు అందుకున్న వారంతా ఈ సంవత్సరం అనర్హులుగా పరిగణించబడుతున్నారు. అలాగే విద్యార్థి, తల్లి ఒకే మ్యాపింగ్‌లో ఉండాలని, పిల్లలకు ఇకెవైసి అప్‌డేట్ చేయించుకోవాలని నిబంధనలు విధించారు. ప్రస్తుతం ఆయా సచివాలయాలు పరిధిలో వాలంటీర్లు తల్లులకు ఇకెవైసి ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సాంకేతిక కారణాలతో యాప్ సక్రమంగా పనిచేయడం లేదు. ఇంకా అనేకమంది తల్లుల ఇకెవైసి నేటికి పూర్తి కాలేదు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ లింక్ అయిందో లేదో చెక్ చేసుకోవాలి. ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్‌తో లింక్ చేయించుకోవాలి. బ్యాంకులో అమౌంట్ గాని లేకపోతే కొంత అమౌంట్ వేసి ఉండాలని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి, ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి జగనన్న అమ్మఒడి వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. అయితే చాలామందికి విద్యుత్తు, భూమి, ప్రభుత్వ ఉద్యోగం,ఆదాయ పన్ను వంటివి తప్పుగా నమోదవడంతో కొందరు అమ్మఒడికి దూరమవుతున్నారు.

ఈ ఏడాది అమ్మఒడి నిలిచిపోయింది



విద్యుత్ వినియోగం 300 యూనిట్లు కంటే ఎక్కువగా ఉన్నందున అనర్హులని చెబుతున్నారు. నా పేరుతో ఎటువంటి విద్యుత్ కనెక్షన్ లేదు.మా అత్తవారింట్లో నివాసం ఉంటున్నాం. ప్రభుత్వం స్పందించి అమ్మఒడి ఇవ్వాలి.

- కాశి శిరీష, విద్యార్థి తల్లి, సామర్లకోట

అమ్మఒడి అందరికీ ఇవ్వాలి



రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి డబ్బులు అందరికీ ఇవ్వకుండా కోతలు విధించడం సరికాదు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చినా, నాలుగు చక్రాల వాహనం ఉన్నా అమ్మఒడి ఇవ్వడం లేదు. ఒకే కుటుంబంలో ఇద్దరు పిల్లలు ఉంటే ఒక్కరికే ఇస్తున్నారు. ఒకే కుటుంబంలో పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివితే పాఠశాలలో చదివే వారికి మాత్రమే ఇచ్చి మిగిలిన విద్యార్థికి ఇవ్వడం లేదు.

- ఎం.సూరిబాబు, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి



వైఎస్ఆర్ లా నేస్తంతో ఊతం

ప్రజాశక్తి - కాకినాడ

వైఎస్ఆర్ లా నేస్తం యువ న్యాయవాదులకు తోడుగా నిలుస్తోందని ఎంపీ వంగా గీత అన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ లా నేస్తం సొమ్ములను బటన్ నొక్కి ముఖ్యమంత్రి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి ఎంపీ వంగా గీత, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ బార్ అసోసియేషన్ నుంచి ఎం.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం నమూనా చెక్కును ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికాశుక్లా తదితరులు జూనియర్ న్యాయవాదులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ గీత మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. న్యాయసేవల పరంగా పేదలకు మేలు జరగాలనే దార్శనికతతో యువ న్యాయవాదులకు వైఎస్ఆర్ లా నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు.

198 మందికి రూ. 49.50 లక్షల లబ్ధి

కాకినాడ జిల్లాలో వైఎస్ఆర్ లా నేస్తం పథకం ద్వారా 2023-24 సంవత్సరానికి మొదటి విడతలో 198 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.49.50 లక్షలు మేర లబ్ధి చేకూరిందని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా వెల్లడించారు. అర్హులైన జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5 వేల చొప్పున 2023 ఫిబ్రవరి-జూన్ వరకు అయిదు నెలలకు మొత్తం రూ.25వేలు తొలివిడతలో అందించామన్నారు. యువ న్యాయవాదులు వత్తిలో నిలదొక్కుకునేలా మూడేళ్ల పాటు ఏడాదికి రూ.60 వేల చొప్పున మొత్తం రూ.1.80లక్షలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాన్ని జూనియర్ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జెడి డివి.రమణమూర్తి, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు.

సమస్యలపై సకాలంలో చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - కాకినాడ

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదు అయిన సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. జిల్లాలో వివిధ మండలాల నుంచి 19 మంది 18004253077కు ఫోన్ చేసి కలెక్టర్‌కు నేరుగా అర్జీ చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన 19 మంది వ్యక్తుల సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ జిఎస్ఎస్.శ్రీనివాసు, వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కౌలు రైతుల సమావేశంలో మాట్లాడుతున్న వల్లు రాజబాబు

కౌలు తగ్గిస్తేనే వ్యవసాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

భూ యజమానులు కౌలు(సిసిఆర్‌సి) కార్డుకు అనుమతిచ్చి ఐదు బస్తాలు కౌలు తగ్గిస్తేనే కౌలు భూమి సాగు చేస్తామని చిన్న బాపనపల్లి, పెద్ద బాపనపల్లి గ్రామ కౌలు రైతులు తీర్మానించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు ఆధ్వర్యంలో చిన్న బాపనాపల్లి వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసుకున్నారు. ఒక కౌలు రైతు చేస్తున్న భూమిపై మరొకరు పోటీకి వెళ్లరాదని, కౌలు 5 బస్తాలు తగ్గించాలని, కౌలు కార్డు లేకుండా భూమి చేయరాదని తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడారు. ఈ కాలంలో రైతాంగాన్ని నష్టపరిచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు కుదించడం వల్ల ఎరువులు, పురుగు మందుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. పంటలకు మద్దతు ధర లేక నష్టపోతున్నారన్నారు. ప్రకృతి విపత్తుల వల్ల పంటలను కోల్పోతున్నామన్నారు. కౌలు పెంచడం వల్ల కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు పెరుగుతున్నాయన్నారు. పుస్తెలు తాకట్టుపెట్టి సాగుచేస్తున్నా కౌలు రైతులకు కనీసం తిండి గింజలు కూడా మిగలట్లేదన్నారు. ఈ సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు దక్కితేనే ఆత్మహత్యలు ఆగుతాయన్నారు. రైతులందరూ వ్యవసాయాన్ని శాస్త్రీయంగా చేయాలని తెలిపారు. అనంతరం సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మాత సుమన్ అధ్యక్షులుగా, దొమ్మేటి మురళీధర్ కార్యదర్శిగా 20 మందితో కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో పంపన నాగేశ్వరరావు, దొమ్మేటి కోటేశ్వరరావు, దడాల వాడపల్లి, దొమ్మేటి జానకి రాముడు, చీకట్ల త్రిమూర్తులు, మేడిశెట్టి సూర్యనారాయణ, వల్లు శ్రీహరిరావు, పి.నూకరాజు, దారా కృష్ణమూర్తి, కౌలు రైతులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసకావొద్దు

ప్రజాశక్తి - యంత్రాంగం

మత్తుకు బానిస కావొద్దని పలువురు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సూచించారు. సోమవారం జిల్లాలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు, అవగాహనా సదస్సులు నిర్వహించారు. **కాకినాడ కార్పొరేషన్‌లో** యువత మత్తుకు బానిస కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని ఎస్‌పి సతీష్‌కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ కార్యాలయంలో శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భానుగుడి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడారు. ప్రపంచంలోనే అధిక శాతం యువత ఉన్న దేశంగా భారతదేశం విరాజిల్లుతుందన్నారు. యువత లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ముందుకు సాగాలన్నారు. మాదక ద్రవ్య నిరోధకానికి వారు రోజులపాటు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇకపై మత్తు పదార్థాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి శ్రీనివాస్, సబ్ అడిషనల్ ఎస్‌పి డాక్టర్ జి.ప్రేమ్‌కాజల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎం.పవన్‌కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ పి.కిరణ్, డాక్టర్ వరప్రసాద్, అడిషనల్ ఎస్‌పి ఎఆర్‌బి సత్యనారాయణ, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. **పెద్దాపురంలో** వైజ్ సిబిఒ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బి.మల్లేశ్వరి, పిడిఆర్.జయ, పిఎండి.రాజు మాట్లాడారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్యచౌదరి, ఎన్‌సిసి ఆఫీసర్ సిహెచ్.ఏసుబాబు, అధ్యాపకులు ఎం.తాతాజీ, జి.రమేష్, జి.వెంకటేశ్వర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. **రౌతులపూడి** శ్రీ సూర్య డిగ్రీ కళాశాలలో కోటనందూరు ఎస్ఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రఘు, వై. దొర సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌పి సతీష్‌కుమార్



పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



కాకినాడలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కృతికాశుక్లా

మాదకద్రవ్యాలతో భవిష్యత్తు దుర్భరం

ప్రజాశక్తి - కాకినాడ

మాదకద్రవ్యాల ఉచ్చులో పడి యువతరం తమ బంగారు భవిష్యత్తును దుర్భరం చేసుకోరాదని కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా సూచించారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ది షైన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'డ్రగ్స్ కిల్ యువర్ డ్రీమ్స్' క్యాంపెయిన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఆమె ఆవిష్కరించారు. ది షైన్ టీం ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా విద్యాలయాల్లో సెమినార్లు నిర్వహించి విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు పూనుకోవడం అభినందనీయమని కలెక్టరు అన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు తమ సంస్థ కషిచేస్తోందని అందులో భాగంగానే ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యాలయాల్లో ప్రత్యేక అవగాహనా తరగతులు నిర్వహించనున్నట్లు ది షైన్ సంస్థ నిర్వాహకుడు సాయిప్రసాద్ తెలిపారు. అవసరమైతే విద్యార్థులకు వ్యక్తిగత కౌన్సిలింగ్ కూడా ఇస్తామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వజహత్, ధవీణ, స్వాతి, అనిత, దీప్తి, ప్రియాంక, రుఖియ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




జీపుజాతాలో మాట్లాడుతున్న చంద్రావతి

సమస్యలపై అంగన్‌వాడీల జీపుజాతా

ప్రజాశక్తి-కోటనందూరు

సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ అంగన్‌వాడీలు సోమవారం నుంచి జీపు జాతాను ప్రారంభించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఇ.చంద్రావతి ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతా సోమవారం తుని పట్టణానికి చేరుకుంది. తుని అర్బన్, రూరల్ సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా నాయకులతో అంగనవాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రావతి మాట్లాడారు. అంగన్‌వాడీల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాడ్యూటీని అమలు చేయాలని, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వ నిధులు పెంచాలన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బడ్జెట్లో కోత విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అంగనవాడి సెంటర్లకు కొత్తగా విధించిన నిబంధనలను మార్పు చేయాలని కోరుతూ జులై 10, 11 తేదీల్లో కాకినాడలో జిల్లా కార్యాలయం వద్ద 36 గంటల పాటు చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీసం వేతనం రూ.26వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటనందూరు, తుని, తొండంగి, సిఐటియు మండల కార్యదర్శులు ఎస్‌కె.పద్మ, నక్కెళ్ల శ్రీను, సుబ్బలక్ష్మి, ధనలక్ష్మి, లలితాకుమారి, దుర్గా భవాని, రమాదేవి, కుమారి, శ్రీదివ్య, మహాలక్ష్మి, శ్రీదేవి మేరీ సమాధానం, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అన్ని రంగాల్లోనూ టౌన్ బ్యాంకుకు అగ్రస్థానం

కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మన్ రవీంద్ర

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఖాతాదారులకు మేలైన సేవల్లోనూ, ఆర్‌బిఐ నిబంధనల అమల్లోనూ కాకినాడ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అగ్రగామిగా నిలిచిందని, బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర పేర్కొన్నారు. కాకినాడలోని సిటీఇన్ హోటల్లో పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.1,039.13 కోట్లు బ్యాంక్ డిపాజిట్లు ఉండగా రూ.682.82 కోట్లు రుణాలు గాను, పొదుపు రూపంలో రూ.444.56 కోట్లు ఉన్నాయన్నారు. బ్యాంకులో ఈ ఏడాది మార్చి 31 నాటికి 52 వేల 728 మంది సభ్యులు ఉండగా రూ.29.89 కోట్ల వాటా ధనం కలిగి ఉందన్నారు. బ్యాంకుకు మార్చి 31వ తేదీ నాటికి 159.79 కోట్లు సొంత నిధులు ఉన్నట్లు చెప్పారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.12.39 కోట్లు లాభం వచ్చిందన్నారు. అలాగే ఎన్‌పిఎ గతేడాది 2.22 శాతం ఉండగా ఈ ఏడాది 1.21 శాతంగా ఉందన్నారు. ఈ బ్యాంకు ఆడిట్ విభాగంలో ఎ-గ్రేడ్ సాధించిందన్నారు. తమ బ్యాంకు ఆర్‌బిఐ నిబంధనలకు అనుగుణంగా టైర్-3లో నిలిచిందన్నారు. తమ బ్యాంకు మరో రెండు రోజుల్లో గూగుల్, ఫోన్ పేల ద్వారా నగదును బదిలీ చేసుకునే అవకాశం కూడా కల్పిస్తుందన్నారు. బ్యాంక్ ప్రధాన కార్యాలయం రామారావుపేటలో పాలక సభ్యులు, ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ల ప్లాజా నిర్మాణం కోసం బిల్డింగును సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంక్ పాలకవర్గ సభ్యులు తోట సుధీర్, డాక్టర్ నున్న నరసింహారావు, గొల్లపూడి కష్ణమూర్తి, గారపాటి అచ్యుత కళ్యాణ్ ప్రసాద్, కంటిపూడి వివి సత్యనారాయణ, డాక్టర్ పానుగంటి శ్రీనివాస ఠాగూర్, సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, బొల్లిన కష్ణ స్వరూప్, ఎండి సుధీర్ కుమార్, అయ్యగారి వెంకటేష్, రెడ్డి వీర ప్రసాద్, పేపకాయల కష్ణ, ఎన్ జనార్దన్ రెడ్డి, సీఈవో సి సుగుణ రావు తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు ఖాతాదారుల సమావేశం మంగళవారం కాకినాడ గాంధీ నగర్లో ఉన్న యూనివర్సల్ కళ్యాణ మండపంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు రవీంద్ర చెప్పారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు తోట సుధీర్, డాక్టర్ నున్న నరసింహారావు, గొల్లపూడి కృష్ణమూర్తి, గారపాటి అచ్యుత కళ్యాణ్ ప్రసాద్, కంటిపూడి వివి.సత్యనారాయణ, డాక్టర్ పానుగంటి శ్రీనివాస ఠాగూర్, సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, బొల్లిన కృష్ణ స్వరూప్, ఎమ్‌డి సుధీర్ కుమార్, అయ్యగారి వెంకటేష్, రెడ్డి వీరప్రసాద్, పేపకాయల కష్ణ, ఎన్.జనార్ధన్‌రెడ్డి, సిఇఒ సి.సుగుణరావు తదితరులు పాల్గొన్నారు. బ్యాంకు ఖాతాదారుల సమావేశం మంగళవారం కాకినాడ గాంధీ నగర్లో ఉన్న యూనివర్సల్ కళ్యాణ మండపంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు రవీంద్ర చెప్పారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్ర

సుబ్బిరెడ్డి మృతి తీరని లోటు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

సెజ్ పోరాట నాయకుడు పెనుమల్లు సుబ్బిరెడ్డి మృతి తీరని లోటు అని, రైతు ఉద్యమ నాయకుడని కోల్పోయామని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ అన్నారు. సోమవారం సుబ్బిరెడ్డి సంస్మరణ సభ రమణక్కపేటలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, పేదల భూములను బలవంతంగా లాక్కుంటున్నాయన్నారు. పోరాడితే అక్రమ కేసులు, దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. వీటన్నింటినీ ఎదిరించి పోరాడిన నాయకుడు పెనుమల్లు సుబ్బిరెడ్డి అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పేరుతో 24 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం గుంజుకుంటుందని చెప్పారు. సెజ్ ప్రాంతంలో 2,500 ఎకరాల భూమి తిరిగి రైతులకు ఇచ్చారంటే అది సుబ్బిరెడ్డి పోరాట ఫలితమేనని ఆయన అన్నారు. ఇంకా అనేకమంది భూములిచ్చిన రైతులకు న్యాయం జరగలేదన్నారు. ఎకరాకు రూ.10లక్షలు కూడా ఇవ్వకుండా రైతులను ప్రభుత్వం దగా చేసిందన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సెజ్ రైతులందరికీ 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలన్నారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ రైతులు మరింత సంఘటితమై పోరాడాలన్నారు. ఈ సభలో మహిళా సంఘం నాయకులు సిహెచ్.రమణి, కౌలు రైతు సంఘం నాయకులు ఎం.రాజశేఖర్, సుబ్బి రెడ్డి గారితో పాటు పోరాటంలో పాల్గొన్న పి.నరసింహారావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.నాగే శ్వరరావు, జి.వెంకటసుబ్బారెడ్డి, సిహెచ్.నారాయణ రెడ్డి, సిహెచ్.సాంబశివకుమార్, కె.చిన్న, కె.రాజు, కె.విశ్వనాథం, సుబ్బిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న సూర్యనారాయణ

నేరాలు ఘోరాలు

సారా కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎస్ఐబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దాడుల్లో సారా కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐబి ఎస్ఐ వై.నాగేంద్రప్రసాద్ తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా సారా కేసులకు సంబంధించి ఏడుగురిని బైండోవర్ చేసి తహశీల్దార్ కోర్టులో హాజరు పరిచామన్నారు. అలాగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణా దినోత్సవం సందర్భంగా ఎస్ఐబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపల్ డాక్టర్ టి.వీరయ్యచౌదరి, ఎస్ఐ వై.నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మామిడాడలో సారా అమ్మకాలు జరుపుతున్నట్లు జగ్గంపేట పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సోమవారం జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ తమ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దెయ్యాల వీరరాఘవులును అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 100 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి గోపాలపురం

ప్రమాదవశాత్తు అదుపుతప్పి ద్విచక్ర వాహనం పై నుంచి పడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి సోమవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన బేతీమూడి ప్రసాద్(48) వృత్తి రీత్యా ఫ్యాక్టరీ వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 12వ తేదీ రాత్రి 9:30 గంటలకు గోపాలపురంలో సెల్‌ఫోన్ రిపేర్ కోసం వెళ్లాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో తిరిగి ఇంటికి బయలు దేరాడు. గోపాలపురం శివారు బొవాలో బోర్ల సమీపంలో వచ్చేసరికి ముందు వెళుతున్న వ్యాను ఓవర్‌టేక్ చేస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేశారు.

ఆన్‌లైన్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఆన్‌లైన్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ అన్నారు. కాండ్రేగులలో సోమవారం ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్‌పి ఆదేశాలతో ఈ సదస్సు నిర్వహించామన్నారు. ఆన్‌లైన్ ఉద్యోగాల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్ పే /గూగుల్ పే ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. క్యుఆర్ కోడ్ స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయనే మోసపూరిత ప్రకటనలు నమ్మరాదన్నారు. వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పరాదన్నారు. గంజాయి, సారా అమ్మకాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల ప్రెసిడెంట్ బోదిరెడ్డి చక్రరావు లింగం అంజిబాబు, గ్రామ పెద్దలు వరుపుల సూరిబాబు, రామాశెట్టి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సామర్లకోట ఎంపిడిఒ డి.శ్రీలలిత చెప్పారు. సోమవారం మండలంలోని పి.బి.దేవం -1 గ్రామ సచివాలయ పరిధిలో చేపట్టే సురక్ష కార్యక్రమంపై నిర్వహిస్తున్న వలంటీర్ల సర్వేను ప్రారంభించారు. సర్వేను ఎంపిడిఒ పర్యవేక్షించి పలు సూచనలు ఇచ్చారు. సచివాలయం పరిధిలో అందరికీ అన్నీ సర్వీసులు అందేలా వాలంటీర్స్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్డీ కె. హరికష్ణ సత్య రెడ్డి, వలంటీరులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి అభివృద్ధికి కృషి : ఏడుకొండలు

ప్రజాశక్తి-గోకవరం

ఇటికాయలపల్లి గ్రామానికి చెందిన గుల్లా ఏడుకొండలకు ఇటీవల వైసిపి ఎస్‌సి సెల్ జోనల్ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోకవరం ప్రెస్ క్లబ్ భవనంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏడుకొండలు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు మచ్చ మోహన్, ఇచ్చిన కిరణ్ కుమార్, కురాకుల సుమంగళి, మడతల రమేష్, గోలి చిన్ని పత్తి రమేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు సెయింట్ జోసెఫ్ విద్యార్థులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మోడ్రన్ పెంటాతలాన్ జాతీయ స్థాయి పోటీలకు జార్జిపేట ఎంఎల్‌కె నగర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ అరుణ తెలిపారు. ఈ నెల 24న కాకినాడ డిఎస్ఎ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 6వ మోడ్రన్ పెంటాతలాన్ లేజర్ రన్ ఛాంపియన్‌షిప్-2023లో 17 మంది విద్యార్థులు పాల్గొనగా ఏడుగురు జాతీయ స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా అండర్-11 కేటగిరీలో పి.రాజ్‌తరుణ్, అండర్-13 కేటగిరీలో జె.చైతన్య, పి.సాత్విక్, పి.లక్ష్మిత్, అండర్-17 కేటగిరీలో పి.అమృత, ఎస్.అలేఖ్య, ఎం.శ్యామల ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు, ఆటల పోటీల్లో పాల్గొన్న 17 మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మేరీ గ్రేస్, వ్యాయామ ఉపాధ్యాయులు సూర్య పాల్, సహచర ఉపాధ్యాయులు మరియారాణి, శ్యామల, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ



ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న గంగాసూరిబాబు

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక సుందరయ్యభవన్ నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. పాఠ్యపుస్తకాలు వెంటనే అందించాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని, అన్ని కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నినదించారు. ధర్నాను ఉద్దేశించి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే పాఠ్య పుస్తకాలు అందించాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాఠ్య పుస్తకాలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాల్లో పిఆర్ ఒకేషనల్ కాలేజీకి, గొల్లప్రోలు జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలన్నారు. వేలంగి జూనియర్ కళాశాలకు ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అనుమతి లేని కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నూతనంగా అప్‌గ్రేడ్ అయిన జూనియర్ కళాశాలలో అధ్యాపకులను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు వరహాలు, దినేష్ కుమార్, శ్రీకాంత్, సిద్దు, అరుణ్ కుమార్, సతీష్ కుమార్, గోపాల్, రవీంద్ర, సంజయ్, లోవరాజు, సురేష్, కృప, సాహిత్,వాసు, పావని, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష నిర్వహణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జగనన్న సురక్ష, ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనుల పురోగతి, ఇతర అంశాలపై జెసి ఇలాక్కియాతో కలిసి వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూలై 1న జగనన్న సురక్ష ప్రత్యేక శిబిరాలు ప్రారంభమవుతాయన్నారు. ఈ నేపథ్యంలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించే క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవల వివరాలను సేకరించి వెంటనే టోకెన్ నెంబర్ జారీ చేయాలన్నారు.క్యాంపు నిర్వాణ రోజు ప్రజలకు జననం, మరణం, వివాహం, కులం, ఆదాయం, కౌలు రైతు ఇతర ధ్రువీకరణ పత్రాలను అందజేసేందుకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె తెలిపారు. అదేవిధంగా సచివాలయాలు, ఆర్‌బికెలు, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు సంబంధించి వారంవారం స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. రూఫ్ లెవెల్ వరకు పనులు పూర్తయిన భవనాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని కలెక్టరు కృతికా శుక్లా తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ జడ్‌పి సిఇఒ ఎ.రమణారెడ్డి, సిపిఒ పి.త్రినాథ్, డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌ఇఒలు ఇతర ఇంజినీరింగ్ అధికారులు తదితరులు హాజరయ్యారు.

పెద్దాపురం : మండలంలోని వడ్లమూరు పంచాయతీ కార్యాలయంలో సోమవారం వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు ఆధ్వర్యంలో మండల అధికారి సందీప్ అధ్యక్షతన జగనన్న సురక్షపై వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ, ఉండమట్ల గంగాధర్, రాణి, విఆర్ఒ అక్షయ్, వార్డు సభ్యులు వి.చిన్నారావు, అల్లాడి గంగాధర్, గొల్లపల్లి దొరబ్బాయి, కన్వీనర్లు ఇజ్జిన శిరీష, కలగపూడి అనూష, దంగేటి గాయత్రీ దేవి, అల్లు శాంతి కుమారి, జంపా ఆశాజ్యోతి, గెద్దాడ బోసు, సబ్బినీడి లోవరాజు, గంటా శ్రీను,షేక్ రెహ్మాన్, ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న వల్లు రాజబాబు

విద్యుత్తు బిల్లులు కట్టలేం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ బిల్లులు బిల్లులు కట్టలేమంటూ చేదువాడ మహిళలు సిపిఎం నాయకులు వద్ద మొరపెట్టుకున్నారు. చేదువాడలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, మండల నాయకులు వల్లు రాజబాబు పర్యటించారు. విద్యుత్ బిల్లులపై మహిళలను ఆరా తీశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారుగా 30 మంది పైబడి కరెంట్ బిల్లులు పరిశీలించగా అందరి బిల్లులు రెట్టింపు అయ్యాయన్నారు. గతంలో 200 వచ్చిన కరెంట్ బిల్లు రూ.400 వచ్చిందని, అలాగే రూ.600 వచ్చిన బిల్లు వెయ్యి రూపాయలు దాటి వచ్చిందన్నారు. ఇందులో సుమారుగా ఆరు రకాల ఛార్జీల పేర రూ.150 వస్తుందన్నారు. రూ.వేయి బిల్లులో రూ.200పైబడి ఛార్జీలు ఉన్నాయన్నారు. రెండు ఫ్యాన్లు, రెండు లైట్లు ఉన్న ఇంటికీ రూ.2వేలబిల్లు వచ్చిందన్నారు. కేంద్రం పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఛార్జీలను పెంచేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల పేదలపై పెనుభారం పడుతుందన్నారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇదే జరిగితే రీఛార్జ్ చేయించుకుంటేనే ఇంట్లో కరెంటు ఉంటుందన్నారు. కరెంట్ బిల్లుల సమస్యపై అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీయాలన్నారు. వెంటనే విద్యుత్ భారాలు తగ్గించాలన్నారు. లేకుంటే పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె.భూచక్రం, సిహెచ్.సూర్యనారాయణ, వి.సత్యనారాయణ మహిళలు పాల్గొన్నారు.



చినరాజప్పను పరామర్శిస్తున్న పలువురు నాయకులు

ఎంఎల్ఎ రాజప్పకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్, కాకినాడ కార్పొరేషన్

టిడిపి బస్సు యాత్ర ప్రచార సభ వేదిక కూలడంతో స్వల్పంగా గాయపడిన పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను సోమవారం కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పరామర్శించారు. మండలంలోని అచ్చంపేట ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో రాజప్పను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పట్టణ, మండల పరిధిలో పలు ప్రాంతాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రాజప్పను కలసి పరామర్శించారు. అలాగే టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ రాజప్పను పరామర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు నవీన్ వెంట, టిడిపి అమలాపురం పార్లమెంటు ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాథుర్, కాకినాడ రూరల్ నాయకులు పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాహిత కార్యక్రమాలు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

శాశ్వత భవనాల నిర్మాణంతో పాటు పలు సేవా కార్యక్రమాలను వేగవంతం చేయాలని లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ పిలుపునిచ్చారు. కాకినాడ లయన్స్ క్లబ్ హాల్‌లో లయన్స్ పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ బాదం బాలకృష్ణ ఎనిమిది లయన్స్ క్లబ్‌ల నూతన కార్యవర్గాలతో ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడారు. కాకినాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా వి.రామసుబ్రహ్మణ్యం, పుష్కర్ క్లబ్‌కు పివిఆర్.గాంధీ, గోల్డెన్ జూబీ క్లబ్‌కు ఎస్.సుధాకర్‌గుప్త, సఖి క్లబ్‌కు రత్నమాల, మనం క్లబ్‌కు కె.సుజాత, స్టార్స్ క్లబ్‌కు జి.ఓంనమశ్శివాయ, లయన్స్ క్లబ్‌కు సరిత, వారి కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథి పూర్వపు జిల్లా గవర్నర్ విశ్వేశ్వరరావు హాజరయ్యారు.

In The Court Of The 12th Additional District & Sessions Judge :: Pithapuram
O.S.No. 9/2022

Between:
Mattaparthi Ramakrishna
...*Plaintiff*
AND
Patta Sri Harsha & 2 Others
...*Defendant*

TO: 3rd Defendant:
Smt. Chekuri Ushadevi, W/o. Ch.Srirama Murthy, Hindu, Aged 61 Years, House Wife, R/o. D.No. 5-123/C, Thimmapuram Village, Kakinada Rural Mandal.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.18-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎం.మోహన్ కుమార్
జి.రాజేంద్ర ప్రసాద్
అడ్వకేట్స్, తూరంగి, కాకినాడ.
సెల్: 99891 54470



వినతిపత్రం అందిస్తున్న టేకుమూడి ఈశ్వరరావు తదితరులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి -కరప

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని స్పందనలో ఎంపిడిఒ కె.అప్పారావుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడారు. వేతనాలు సకాలంలో చెలించకపోవడంతో ఉపాధి కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పనిచేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలన్నారు. పనిచేసి ఐదువారాలైనా నేటికీ వేతనాలు చెల్లించకపోవడం తగదన్నారు. రెండు పూటల పని రద్దు చేయాలని, 40శాతం సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, పట్టణాల్లోనూ ఉపాధి పనులు కల్పించాలని, 100 రోజులు పూర్తిచేసిన కుటుంబానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం పని చూపాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చోడిశెట్టి కృష్ణ, పొట్లకాయల కృష్ణ, ఎం.జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి -గోకవరం

గోకవరం నూతనంగా తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన డి. సుగుణను గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి సంబంధించిన రెవెన్యూ సమస్యలు ఉంటే నేరుగా నా దష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రౌతు పండు, కర్రి శివరామకష్ణ, సహాయ కార్యదర్శులు అల్లాడి సింహాచలం, గంధం బాబురావు, అమర రాజా, పడాల వీరభద్రరావు తదిరులు పాల్గొన్నారు .

సెబ్ సిబ్బందికి కమిషనర్ అభినందన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లాలో సంచలనం సృష్టించిన నకిలీ లేబుల్స్ కేసును చేధించిన సెబ్ సిబ్బందిని సెబ్ కమిషనర్ అభినందించారు. ఈ మేరకు ఆయన పంపిన ప్రశంశాపత్రాలు సెబ్ ఎఎస్‌పి జి.ప్రేమ్‌కాజల్ సోమవారం సిబ్బందికి అందించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది మే 29న యానాం నుంచి కాకినాడకు అక్రమంగా తరలించిన మద్యాన్ని కాకినాడ రూరల్‌లోని వాకలపూడిలోని శ్రీనివాస నగర్‌లో ఓ ఇంట్లో భద్రపరిచారు. వీటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అనుమతించిన నకిలీ లేబెల్స్ అంటించి అక్రమంగా అమ్మకాలు చేపట్టారు. సెబ్ అధికారులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఈ గుట్టు విప్పారు. వేర్వేరు బ్రాండ్‌లకు చెందిన నకిలీ లేబుల్స్, 5 సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. 15 మంది నిందితులను గుర్తించారు. 13 మందిని అరెస్టు చేశారు. కేసును చేధించిన సెబ్ ఎస్‌పి సిహెచ్.అజయ్‌కుమార్‌సింగ్, సెబ్ సిఐ బి.వెంకటేశ్వరరావు, ఎస్‌ఐలు జె.విజయ్‌కుమార్, ఆర్.దొరబాబు, సిబ్బంది ఇ.ప్రసాద్, జివి.రమణ, కె.నవీన్‌లను అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు.

ఆర్‌డిఒ కార్యాలయం ఎఒగా పద్మజ

ప్రజాశక్తి - పెద్దాపురం



స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎఒగా కె.పద్మజ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ప్రత్తిపాడు డిటిగా విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై ఆర్‌డిఒ కార్యాలయం ఎఒగా వచ్చారు. ఇప్పటి వరకు ఎఒగా బాధ్యతలు నిర్వహించిన సరస్వతి అనపర్తికి తహశీల్దార్‌గా బదిలీ అయ్యారు.

సునయనకి పలువురి అభినందన

ప్రజాశక్తి - కాకినాడ

చదువులతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న కాకినాడ ప్రతాప్‌నగర్‌లో నివశిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శివప్రసాద్ కుమార్తె పిఎస్ఆర్ఎస్.దీప్తి సునయను పలువురు అభినందించారు. ఇప్పటికే సునయన రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో పలు పతకాలు సాధించింది. తాజాగా కాకినాడ డిఎస్ఎ స్టేడియంలో జరిగిన పెంటథ్లాన్‌లో సైతం విజేతగా నిలిచింది. ఈ నెల 24, 25 వ తేదీల్లో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి పెంటథ్లాన్ పోటీల్లో బైథేల్, ట్రైథేల్ విభాగాల్లో దీప్తి సునయనకు రజత పతకాలు దక్కాయి. దాంతో ఆమె నేరుగా జాతీయ క్రీడలకు అర్హత సాధించింది. సునయన ఆదిత్యా విద్యాసంస్థల్లో ఇంటర్ చదువుతోంది. పదోతరగతిలో 90 శాతం పైగా మార్కులు సాధించింది.

యానాం వార్తలు

జెవివిలో సభ్యత్వం తీసుకోవాలి

జెవివిలో ప్రతి ఒక్కరూ చేరాలని, 2023 సంవత్సరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జెవివి గౌరవాధ్యక్షులు దాట్ల దేవదానంరాజు తెలిపారు. సోమవారం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ఆర్ఎఒ మునిస్వామి చేతుల మీదుగా జెవివి సభ్యత్వ నమోదు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం యానాంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూలై నెలలో కమిటీ మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కెవివి.సత్యనారాయణ, అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు, ఉపాధ్యక్షుడు కాశీ జానకి రాముడు, ఎస్‌పి.రఘునాయుగం తదితరులు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

2023 - 24 విద్యా సంవత్సరానికి సంబంధించి స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కళాశాలలో మెకానిక్, మోటార్ వెహికల్, వైర్‌మెన్, ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ టెక్నాలజీ, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతినెల రూ.వేయి స్టయిఫండ్, రూ.వేయి మెరిట్ స్కాలర్‌షిప్, ఉచిత భోజనం, యూనిఫామ్ విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అప్రెంటీస్ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు కళాశాలను సంప్రదించాలన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహనా ర్యాలీ

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణా దినోత్సవం సందర్భంగా యానాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగంచడం వల్ల కలిగే అనర్థాలపై పోలీసులు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీని సోమవారం నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మత్తులో జీవితం మాకొద్దు బాబోయ్ అంటూ విద్యార్థులు,పోలీసులు యానాం పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ఆర్ఎఒ మునిస్వామి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి.రఘునాయిగం, సిఐ షణ్ముగం, ఎస్ఐలు నూకరాజు, వీరభద్ర స్వామి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

చైల్డ్ లైన్ ఆధ్వర్యంలో...

ఉమా ఎడ్యుకేషనల్ టెక్నికల్ సొసైటీ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అధ్యక్షతన గిరియంపేట హైస్కూల్‌లో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దంగేటి త్రిమూర్తులు, ఎస్ఐ శ్రీనివాసులు, ఎఎస్ఐ సుబ్రహ్మణ్యం, వినాయకరావు, చైల్డ్ లైన్ సిబ్బంది జివివిఎస్. తాతారావు, కె.దేవిశ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎన్.విజయలక్ష్మి, ఎం.గీత పాల్గొన్నారు.

మేజర్ డ్రెయిన్లలో పూడిక తొలగింపు

సామర్లకోట రూరల్ : సామర్లకోట పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కాకినాడ వైపు వెళ్లే రైల్వే గేటు వరకూ ఉన్న మేజర్ డ్రెయిన్ అవుట్ లెట్ కాలువలో పూడిక తొలగింపు పనులు సోమవారం ప్రారంభించారు. ఈ పనుల కారణంగా రైలు గేటు వెంబడి రాక పోకలు సాగించే ప్రయాణీకులు, రైతులు ఇబ్బంది పడ్డారు. పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఇటీవల ఈ మేజర్ డ్రెయిన్‌ను పరిశీలించారు. పూడికలు తొలగింపు పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ పారిశుధ్య సిబ్బందితో పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, కమిషనర్ జె.రామారావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పిచ్చుక శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఈ పనుల కారణంగా రైలు గేటు వెంబడి రాకపోకలు నిలిపి వేశారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి కాకినాడ కువెల్లే ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో హెచ్‌ఎం ఎస్.దేవప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఇఒలు, పిఎంసి చైర్మన్ నాగసూర్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం ఎఒగా సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం



పెద్దాపురం ఎంపిడిఒ కార్యాలయం ఎఒగా ఎం.సత్యనారాయణమూర్తి సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. బిక్కవోలు పిఆర్ఐ సబ్ డివిజన్ సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఉద్యోగోన్నతిపై ఎఒగా వచ్చారు. ఇప్పటివరకు ఎఒగా విధులు నిర్వహించిన వి.శ్రీనివాస్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి ఎంపిడిఒగా ఉద్యోగోన్నతిపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎఒ సత్యనారాయణమూర్తి ఎంపిడిఒ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, లోళ్ళ గ్రామస్తులు, **దాట్ల వెంకటసుబ్బయ్యమ్మ, భర్త: కృష్ణంరాజు** తాలూకు లొల్ల గ్రామంలోని సర్వే నెంబర్ 215/3లో 275 చ॥గ॥లు స్థలంలో బిల్డింగ్ నిర్మించు నిమిత్తం దాట్ల వెంకటసుబ్బమ్మ, భర్త: కృష్ణంరాజు తాలూకు **ఒరిజినల్ సెటిల్మెంట్ దస్తావేజు నెం.944/1992** వారి వద్ద గైరాజరు అయినందున దాని తాలూకు పబ్లిక్ నకలు మా బ్యాంక్‌లో డిపాజిట్లు చేసి లోను పొంది నిమిత్తం మా బ్యాంక్‌ను సంప్రదించున్నారు. సదరు పై దస్తావేజులను కుదువ పెట్టుకొని **దాట్ల వెంకటసుబ్బయ్యమ్మ, భర్త: కృష్ణంరాజు కుమారుడు సూర్యనారాయణ రాజు** గారికి లోను మంజూరు చేయు విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు వున్న యెడల వారం రోజుల లోపున తగిన ఆధారములతో ఈ క్రింది బ్యాంక్‌ను సంప్రదించలరు. గడువు దాటిన పిదప సధరాస్తి విషయమై ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి వారాలకు లోను మంజూరు చేయబడును.

బ్యాంక్ మేనేజర్
రావులపాలెం, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్
26-06-2023. రావులపాలెం శాఖ.

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT & SESSIONS JUDGE: EAST GODAVARI DISTRICT. AT: PITHAPURAM.
I.A.No. 1087 Of 2022
IN
O.S. NO. 14 OF 2022

Between:-
Smt. Koka Dyumani .
... Petitioner/Plaintiff
AND
Sri Koka Rama Subrahamanyam & 16 others.
...Respondents/defendants

TO,
1.Sri Koka Radha, W/o. Late. Koka Chiranjivi Nagabhushana Rao, R/o. D. No. 2-10, Kothapeta, Jagapathi Nagaram, Kirlampudi Mandal, East Godavari District, A.P.
...D4
2.Smt Inala Vasundhara, W/o I. Vinay Kumar, R/o Flat No. 3, Vasavi Sougandhi Apartments, Gandhi Nagar, KAKINADA, East Godavari Dist., A.P.
...D6

take notice that the above said I.A.No.1087 of 2022 in O.S. No.14 of 2022 is field bythe petitioner /plaintiff filed against you for restraining you from alienating the petition schedule properties and you are hereby summoned to appear in this court either person or through an Advocate on 13.7.23 at 10.30a.m. to answer the petition, failing which the petition will be decided exparte.

[AS PER THE COURT ORDER]
CH. OMER NATHAN
Advocate
Nathan's Law Firm
H.No:10-3-64, 65, Flat No: G-3,
Jewel Residency, Teachers Colony,
Maredpally, Secunderabad-500026

IN THE COURT OF THE HON'BLE ADDL. DISTRICT & SESSIONS JUDGE: EAST GODAVARI DISTRICT. AT: PITHAPURAM.
O.S. NO. 14 OF 2022

Between:-
Smt. Koka Dyumani ......
...Plaintiff
AND
Sri Koka Rama Subrahamanyam & 16 others..
...Defendants

TO,
1.Sri Koka Radha, W/o. Late. Koka Chiranjivi Nagabhushana Rao, R/o. D. No. 2-10, Kothapeta, Jagapathi Nagaram, Kirlampudi Mandal, East Godavari District, A.P.
...D4
2.Smt Inala Vasundhara, W/o I. Vinay Kumar, R/o Flat No. 3, Vasavi Sougandhi Apartments, Gandhi Nagar, KAKINADA, East Godavari Dist., A.P.
...D6

Whereas the above named Plaintiff has filed the above suit against youfor Partition and Declaration you are hereby summoned to appear in this court either person or through an Advocate on 13.7.23 at 10.30a.m. toanswer the suit, failing which the suit will be decided exparte.

[AS PER THE COURT ORDER]
CH. OMER NATHAN
Advocate
Nathan's Law Firm
H.No:10-3-64, 65, Flat No: G-3,
Jewel Residency, Teachers Colony,
Maredpally, Secunderabad-500026

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి దివ్యసముఖమునకు అమలాపురం
ఐ.ఎ.నెం. 14/2023
ఓ.ఎస్.నెం. 9/2023

బిట్వీన్:
బచ్చు శ్రీరామచంద్రమూర్తి
...పిటీషనరు /వాది
అండ్
1) కండవిల్లి సుధాకర్
2) కండవిల్లి రాము
3) కండవిల్లి నాగరాజు
4) నేదునూరి ఏడుకొండులు
5) పలివెల శ్రీను @ దింపుల శ్రీను
6) బండారు మల్లికార్జున్
...రెస్పాండెంట్సు /ప్రతివాదులు

పేపరు ప్రకటన

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 9/2023లో ఐ.ఎ.నెం. 14/2023లో బచ్చు శ్రీరామచంద్రమూర్తి గారు (పిటీషనరు /వాది) ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అమలాపురం నందు రెస్పాండెంట్సు /ప్రతివాదులు అయిన కండవిల్లి సుధాకర్ మరియు ఇతరులపై దావా చేసియున్నారు. సదరు దావాలో రిప్రజెంటేటివ్ కెపాసిటీలో 1 టు 5వ రెస్పాండెంట్సు /ప్రతివాదులు పైన మరియు ఇతర జాంబవన్ కుల సభ్యులపై దావా చేసియున్నారు. సదరు దావాలోని సంగతులపై జాంబవన్ కుల సభ్యులకు ఏవిధమయిన అభ్యంతరాలను స్వయంగా గాని ప్లీడరు గారు ద్వారా గాని తెలుపుకొనటకు ఐ.ఎ.నెం. 14/2023 గా నంబరు పిటీషనులో శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కాబట్టి **ది. 30-06-2023న వాయిదా రోజున కోర్టు నందు హాజరు అయ్యి మీరు కోరే పరిహారములు కోర్టు వారికి తెలియచేయవలెను.** హాజరు కాని ఎడల మీరు పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా తేది: 30-06-2023
సమయం : 10:30 ని॥లకు

శ్రీ కె.మల్లపురాజు
శ్రీ కె.ఎస్.శ్రీరామ్
అడ్వకేట్స్, అమలాపురం.